ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 28.12.2025 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్ తన భద్రత విషయంలో రాజీ పడబోదని ఆపరేషన్ సిందూర్ తర్వాత ప్రపంచం తెలుసుకుందని ప్రధానమంత్రి నరేంద్రమోది అన్నారు. ఈ యేడాది అన్ని రంగాల్లో దేశం అనేక విజయాలను సాధించిందని తన మన్ కీ బాత్ కార్యక్రమంలో పేర్కొన్నారు.

2. మన్ కీ బాత్ కార్యక్రమాన్ని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి హైదరాబాద్ లో పారిశుధ్య కార్మికులతో కలిసి ప్రత్యేక తెరపై వీక్షించారు.

3. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.

4. రాష్ట్రంలో వచ్చే మూడు రోజులు కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు తక్కువగా నమోదవుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది.

**MKB**

**1. MKB YEAR END**

ఈ ఏడాది అన్ని రంగాల్లో భారత్ తనదైన బలమైన ముద్ర వేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. జాతీయ భద్రత నుంచి క్రీడల వరకు , వైజ్ఞానిక రంగంనుంచి ప్రపంచ వేదికల వరకు అన్ని రంగాల్లో దేశం విజయాలను చవి చూసిందని పేర్కొన్నారు.

ప్రధానమంత్రి తన మనసులోని మాటను ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం

129వ సంచిక ఈ ఉదయం ఆకాశవాణిలో ప్రసారం అయ్యింది. ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత్ తన భద్రతా విషయంలో రాజీ పడదని ప్రపంచం స్పష్టంగా చూసిం దని ప్రధానమంత్రి అన్నారు.

**బైట్ - స్టార్టింగ్ ఇయర్ ఎండ్, ఆపరేషన్ సిందూర్**

2. వికసిత్ భారత్ యంగ్లీడర్స్ డైలాగ్ అండ్ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2025 యువత భాగస్వామ్యం పెరగడం సంతోషంగా ఉందన్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ.. ఈ అంశంపై క్విజ్ పోటీల్లో 50 లక్షలకు పైగా యువతీ యువకులు పాల్గొన్నారని చెప్పారు. ఈరోజు మన్ కీ బాత్ 129వ సంచికలో ప్రధానమంత్రి మాట్లాడుతూ... యంగ్ లీడర్స్ డైలాగ్ రెండో కార్యక్రమం వచ్చేనెల 12వ తేదీ స్వామి వివేకానంద జయంతి రోజున జరుగుతుందన్నారు.

**బైట్ - విబి యంగ్లీడర్స్ డైలాగ్ అండ్ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్**

అలాగే, యువత ఆలోచనలను కార్యాచరణగా మార్చే మరో మాధ్యమం 'స్మార్ట్ ఇండియా హ్యాకథాన్' అంటూ, ఇంత వరకు 13 లక్షలకు పైగా విద్యార్థులు 'స్మార్ట్ ఇండియా హ్యాకథాన్'లో పాల్గొన్నారని , ఆరు వేల కంటే ఎక్కువ సంస్థలు ఈ హ్యాకథాన్ లో పాలుపంచుకున్నాయన్నారు.

**3. యాంటీ బయాటిక్స్ వాడకం ప్రతికూలతలు**

యాంటీ బయాటిక్స్ మందులను ప్రజలు ఇష్టం వచ్చినట్లు ఉపయోగించ వద్దన్న వైద్యుల సలహాలను పాటించాలని ప్రధానమంత్రి విజ్ఞప్తి చేశారు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్- ఐ.సి.ఎం.ఆర్. తాజా నివేదికలో న్యుమోనియా, మూత్రనాళ ఇన్ఫెక్షన్లు వంటి అనేక వ్యాధులకు వీటివల్ల పెద్దగా ఉపయోగం లేదన్న విషయాన్ని ప్రధానమంత్రి ప్రస్తావించారు.

**బైట్ - యాంటీ బయాటిక్స్**

**4. ఆంధ్రప్రదేశ్ లేస్ క్రాఫ్ట్ (బైట్)**

మన సంప్రదాయ కళలు సమాజాన్ని శక్తిమంతం చేయడమే కాకుండా ప్రజల ఆర్థిక పురోగతికి మాధ్యమంగా మారుతున్నాయన్న ప్రధానమంత్రి, ఆంధ్రప్రదేశ్‌లోని నరసాపురం ప్రాంతానికి చెందిన లేస్ క్రాఫ్ట్ కు లభిస్తున్న ఆదరణను ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ కళ కొత్త రూపు రేఖలతో విస్తరించేందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వం, నాబార్డ్ కృషి చేస్తున్నాయన్నారు. దీనివల్ల , 250 కంటే ఎక్కువ గ్రామాల్లో సుమారు లక్ష మంది మహిళలు 500కు పైగా ఉత్పత్తులతో ఉపాధి పొందుతున్నరనీ ప్రధానమంత్రి చెప్పారు.

**బైట్ - ఆంధ్రప్రదేశ్ లేస్ క్రాఫ్ట్**

**7. మణిపూర్ సౌర విద్యుత్, హస్త కళలు, సంప్రదాయ వ్యవసాయం (బైట్)**

మణిపూర్‌కు చెందిన మోయిరంగ్ థెమ్ సేథ్ సౌరశక్తి ప్రచారం తో వందలాది ఇళ్లలో కరెంటు వచ్చిందన్నారు. అలాగే , మణిపూర్ లోని అనేక ఆరోగ్య కేంద్రాలు సౌరశక్తిని పొందుతున్నాయన్నారు. దేశ వ్యాప్తంగా 'పి.ఎం. సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ' కింద కేంద్ర ప్రభుత్వం 75 వేల నుంచి 80 వేల రూపాయలు అందిస్తోందని నరేంద్రమోదీ గుర్తు చేశారు.

**బైట్ - మణిపూర్ సూర్యశక్తి**

అలాగే, ఆ రాష్ట్రంలోని చురాచాంద్ పూర్‌కు చెందిన మార్గరెట్ రాంథార్సియెమ్ నెలకొల్పిన సంప్రదాయ హస్తకళల యూనిట్ లో తయారైన ఉత్పత్తులు దేశంలోని అనేక ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారని చెప్పారు. అంతేకాదు.. మణిపూర్ లోని సేనాపతి జిల్లా నివాసి చోఖోనే క్రిచేనా అనే సాంప్రదాయిక వ్యవసాయం ద్వారా పూల పెంపకం చేస్తోందన్నారు. ఇది 2025లో 'మన్ కీ బాత్ ' చివరి సంచిక అని , 2026లో జరిగే 'మన్ కీ బాత్ ' కార్యక్రమంలో ఖచ్చితంగా అదే ఉత్సాహంతో , ఉల్లాసంతో పాల్గొందామని ప్రధానమంత్రి అన్నారు.

**NSD**

**MKB-కిషన్ రెడ్డి:**

కేంద్ర బొగ్గు , గనుల శాఖ మంత్రి G కిషన్ రెడ్డి హైదరాబాద్ లోని కాచిగూడ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ప్రధానమంత్రి నరేంద్రమోది - మన్ కీ బాత్ కార్యక్రమాన్ని పారిశుధ్య కార్మికులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ... ఈ ఏడాది

దేశం సాధించిన విజయాలనూ, సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల గురించి ప్రధానమంత్రి చెప్పారని పేర్కొన్నారు.

**(Soundbyte-కిషన రెడ్డి)**

ఈ సందర్భంగా స్వచ్ఛ కార్మికులు , పేదలకు మంత్రి దుప్పట్లు , స్వెట్టర్లు ఇతర ఆరోగ్య సామగ్రి పంపిణీ చేశారు.

**-----MSL**

**మన్ కీ బాత్ స్పందన**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని విన్న పలువురు ఆకాశవాణికి తమ స్పందనను తెలియజేశారు.

**BYTES**

**ANNOUNCEMENT**

ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రసంగానికి తెలుగు అనువాదం ఈ రాత్రి 8 గంటలకు పునఃప్రసారమవుతుంది.

**DESK**

**భట్టి విక్రమార్క**

రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఈరోజు ఖమ్మం జిల్లా మధిరలో మున్సిపల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ... అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు కొత్త భవనాలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగా మధిరలో మున్సిపల్ కార్యాలయాన్ని 4 కోట్ల రూపాయలతో అధునాతనంగా నిర్మించనున్నట్లు చెప్పారు.

**PTC, KMM**

**వాతావరణం**

రాష్ట్రంలో తూర్పు, ఆగ్నేయ దిశల నుంచి శీతల గాలులు వీస్తున్నట్లు వాతావరణ కేంద్రం తెలియజేసింది. వచ్చే రెండు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుండి 3 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించింది.

పీఎన్

**పొన్నం**

నెహ్రూ, ఇందిరా గాంధీ , రాజీవ్ గాంధీ వంటి ఆనాటి నేతలు చేసిన సంస్కరణలే ప్రపంచంలో భారత్ ను ముందు వరుసలో నిలబెట్టాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ పార్టీ ఆఫీసులో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని అన్నారు.

జీఎస్

**కాంగ్రెస్**

ప్రపంచంలోనే అత్యంత పురాతన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో , దేశ నిర్మాణంలో పార్టీ పాత్ర ఎనలేనిదన్నారు. ఈరోజు హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

జీఎస్

**యోగా**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేస్తున్న నిరంతర క్రుషి వల్లే యోగాకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించిందని, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు అన్నారు. హైదరాబాద్ లోని కేశవ్ మెమోరియల్ స్కూల్ లో జరిగిన అంతర్ పాఠశాలల యోగాసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... శారీరక ఆరోగ్యం , మానసిక ప్రశాంతత, అంతర్గత సమతుల్యతకు యోగ ముఖ్యమని చెప్పారు.

డెస్క్

**నేరాలు**

గత ఏడాదితో పోలిస్తే ఈ యేడాది హైదరాబాద్‌లో మొత్తం నేరాల రేటు 15 శాతం తగ్గింది. అయితే, మహిళలపై నేరాల కేసులు 6 శాతం , పిల్లలపై నేరాల కేసులు 27 శాతం పెరిగాయి. నిన్న వార్షిక నివేదికను విడుదల చేసిన అనంతరం హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ మాట్లాడుతూ ... సైబర్ నేరాల సంఘటనల వేగం కొద్దిగా తగ్గిందని, రోడ్డు ప్రమాదాలు కూడా తగ్గుముఖం పట్టాయని తెలిపారు.

ఎంఎస్ఎల్